# పాండోరాస్ బాక్స్

ఏ. వి. రావుగారి పేరు వింటే దొంగలకూ, రౌడీలకూ, హంతకులకూ సింహ స్వప్నం. నేరస్థులను పట్టుకోవటంలో ఆయన ప్రదర్శించే చాక చక్యం, నేర్పు అనితర సాధ్యం. క్రైంబ్రాంచికే ఆయన ఒక ఎస్సెట్ అంటారందరూ. ఆయన ఖ్యాతి ఢిల్లీ దాకా మోగింది దేశంలో —కొరుకుడు పడని ఏ కేసయినా ఆయన్ని పిలిచి-పరిశోధించే బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఆయన తన యావచ్ఛక్తినీ వినియోగించి- అటువంటి కేసుల్ని- మూలంతో సహా పెళ్ళగించి వేస్తుంటారు.

అటు వంటి ఏ. వి రావుగారు- ప్రస్తుత, ఒక డి. ఐ. జీ హోదాకు ప్రమోట్ చేయబడ్డారు. అలా జరిగిన నెలకే భారత ప్రభుత్వం వారు ఆయన్ని విదేశాలకు పంపే ఏర్పాటు చేసింది.

కారణం—

దేశంలో టెర్రరిజం పెచ్చరిల్లి పోతోంది. రోజుకో మూలం- ఏదో దౌర్జన్యాలూ, అరాచకాలూ, హత్యలూ ఈ ముఠాలు -ఏదో ఒక సాంఘికాశయం కోసం గాక, అధికారం, డబ్బు, మొదలైన వాటికోసం—అనామకుడి నుంచి అమాత్య శేఖరుల దాకా-హతం చెయ్యడం-హాబీ చేసుకున్నాయి.

అటువంటి మురాలను ఏరివేయాలి-సమూలంగా.

అందుకు ఏ. వి రావు లాంటి మెరికలు అవసరం

ఈ టెర్రరిస్టులకు -విదేశాల్నుంచి కూడా సహాయం అందుతుందని ఒక పుకారో—నిజమో-ఉండటం చేత ప్రభుత్వం అదికూడా పరిగణనలోకి తీసుకుని అందుకు—అనుమాన మున్న ఆయా దేశాల్లో-తగు మాత్రం పరిశోధన, పరిశీలన అవసరం అని భావించింది.

ఆ ప్రయత్నంలో భాగంగానే-దేశమంతా గాలించి, ఏ. వి. రావుగారు, అటువంటి మరో ఇద్దర్ని ఎంపిక చేసి ట్రెయినింగ్ పేరుతో స్కాట్లాండ్, న్యూయార్క్ మొదలైన చోట్లకి పంపుతోంది.

న్యూయార్క్ ఏర్ పోర్టులో- ఏ. వి. రావు గారు మరో ఇద్దరూ దిగ్గానే, మిస్టర్ ఈస్ట్ వుడ్—తన ప్రభుత్వం తరఫున తను పనిచేసే పోలీసు శాఖ తరఫునా-వీళ్ళని రిసీవ్ చేసుకొన్నారు. అతిథి సత్కారాలన్నీ అయ్యాయి.

భారత దేశంలో, ఏ. వి రావుగారెంత సుప్రసిద్ధులో అక్కడ మిస్టర్ ఈస్ట్వుడ్ అంతే!




పసుపులేటి మల్లికార్జునరావు

మూడ్రోజుల పాటు- మిస్టర్ ఈస్ట్ వుడ్ తమ దేశంలో నేరస్థుల టెర్రరిస్టులతో సహా-నిజాన్ని రాబట్టేందుకు అవలంబించే పద్ధతుల్ని గల కాసెట్లను చూపించారు. మరికొన్నింటిని ప్రత్యక్షంగా కూడా-చూపించారు.

నాలుగో రోజు-

ఒక చిన్న చీకటి కొట్టులాంటి గదిలో- ఒక వ్యక్తిని కుర్చీలో కూర్చోబెట్టి-కదలకుండా రక రకాల అధునాతన ఎలెక్ట్రానిక్స్ పరికరాలు అమర్చి- స్పృహలోలేని పరిస్థితిలో చూపించారు-

"పీడ్రో డేవిడ్ సన్ అంటారు. ఇది వరకు స్మగ్లింగ్ మాఫియాల్లో పనిచేసేవాడు. ఇప్పుడు టెర్రరిస్టుల్తో కాలసేడు మా దేశం ఖలిస్తాన్ వాదులకి, వీడికి సంబంధం వుందని తెలిసింది"....

క్షణం సేపు ఆగేడు.

చెప్పమన్నట్లు చూసేడు ఏ. వి రావుగారు.

"కాని-వీడెంత క్రూరుడో- అంత మొండి. ఎలెక్ట్రానిక్ డిటెక్టర్స్, గాస్ ఛేంబర్స్, డార్క్-రూమ్స్,- ఇంకా అటు వంటి వెంతో భయంకర మైన థర్డ్ డిగ్రీ మెథడ్స్ వుపయోగించాం కాని- ఒక్క మాటయినా....

ఏ. వి రావు గారు నవ్వారు. అతనికి భారద్దేశ పోలీసుల ఘనత గుర్తొచ్చింది. వాళ్ళ ముందు పోలిస్తే వీళ్ళ ప్రయత్నాలు చాలా వున్నతమైనవి....

అతని ఆలోచన పసికట్టినట్లు "మీదేశంలో పద్ధతులు కూడా అనుసరిందాం" అన్నాడు.

ఏ. వి. రావ్ ఉలికి-పడారు.

"పేపర్లలో చదివి...." మిస్టర్ ఈస్ట్ వుడ్ పూరించేడు.

"అయినా వీడు నోరు విప్పడే! అందుకే ఒకటి రెండ్రోజులు ఆగి మరో కొత్త పద్ధతి ఏదయినా అవలంబించాలి. అందుకే స్పృహ పోగొట్టి, ఇలా వుంచాం"

ఏ వి రావుగారు పెదవి విరిచారు. ఆ మాట "ఏదయినా కొత్త పద్ధతి అవలంభించడం" అన్నది నచ్చలేదు. అమెరికా లాంటి దేశంలో-ఒక నేరస్థుడితో నిజం చెప్పించడానికి "కొత్త పద్ధతి అవలంబించడం" అన్న పదప్రయోగం సరిగా లేదనిపించింది.

మిస్టర్ ఈస్ట్‌వుడ్‌కి- రావుగారి వుద్దేశ్యం బోధ పళ్ళేదు. అప్పటికే భోజనాల వేళ అవడంతో అంతా ఆక్కడ్నించి కదలేదు.

o o o o o o

ఏ. వి రావు గారి పరాకు చూసి, మిస్టర్ ఈస్ట్‌వుడ్ గారు అడిగాడు, "వాట్ మిస్టర్ రావ్?" అని

అదే....

చెప్పండి....

"కొత్త పద్ధతి అవలబించడం అన్నమాట...

ఈస్ట్‌వుడ్ పక్కున నవ్వేడు. ఒక నిముషం —నవ్వి ఇట్సాల్‌రైట్, పోనివ్వండి తర్వాత మాట్లాడదాం. నౌ ఇటీజ్ టైమ్ ఫర్ రిలాక్సింగ్ అన్నాడు అమెరికన్ యాసలో.

అయినా ఏవి రావ్‌గారు రిలాక్స్ అవడంలేదు ఆయన బుర్ర ఆలోచిస్తూనే వుంది.

మిస్టర్ ఈస్ట్ వుడ్ అన్న రెండ్రోజులూ గడిచాయి. ఆ ఉదయం ఏ.విరావ్‌గారు ఆయనకు గుర్తు చేశారు. "వాట్ ఎబౌట్ దట్ డేవిడ్ సన్? అని.

మిస్టర్ ఈస్ట్‌వుడ్ తలవూపి "అది మా వాళ్ళు చూసుకుంటారు" అని.

మరో రెండ్రోజులు గడిచాయి. ఏ.విరావ్ గారు వెళ్ళిపోవలసినది ఆ రోజే. ఆయన ఈ వారంలోనూ రకరకాల నేర పరిశోధనా పద్ధతులు చూసేరు. ఆకళింపు చేసుకున్నారు. అవన్నీ చూస్తున్నా ఆయనకో మూల ఆ డేవిడ్ సన్ గాడే గుర్తొస్తున్నాడు. గడ్డ మొహంతో, రాగి రంగు జుట్టుతో, జీన్స్ వేసుకుని- మొసలి చర్మం లాంటి వొంటితో చాలా క్రూరంగా కన్పించేడు

ఆయనకి మరో మాట కూడా చెవుల్లో గింగురు మంటోంది-

"మీ దేశం ఖలిస్తాన్ కేసులకీ వీడికి సంబంధం" వుందని మిస్టర్ ఈస్ట్ వుడ్ అన్నమాట. సి. ఐ. ఎ కి ఎక్స్ అఫీషియో డైరెక్టర్, ప్రెసిడెంట్ సీక్రెట్ సర్వీస్ మెంబరయిన మిస్టర్ ఈస్ట్ వుడ్ ఆ మాట అనడం-నిరాధారం కాదు. ఆషామాషీగా అనడు. ఒకవేళ ఆయన అన్నట్టు వాడు ఖలిస్తాన్ అయి-వాడి చేత నిజం చెప్పించ గలిగితే-ఇక తనకు కలగబోయే గౌరవాభిమానాలు.... చెప్పతరం గానివి.

ఏర్ పోర్ట్‌కి వచ్చారు. ప్లేన్ బయల్దేరడానికి ఇంకో పావు గంట టైమ్ వుంది. కస్టమ్స్ వాళ్ళ ఫార్మాలటీస్ అన్నీ ఐపో

యేయి. మిస్టర్ ఈస్ట్‌వుడ్, ఏవిరావుగారు, పరస్పరం ఇషాగోష్ఠిలో పడ్డారు. ధన్యవాదాలు చెప్పుకుంటున్నారు. మిగతా ఇద్దరూ మధ్య మధ్య కల్పించుకుని, మళ్ళీ వాళ్ళ ధోరణిలో పడిపోతున్నారు.

ఏవిరావు గారికి మళ్ళీ డేవిడ్ సన్ గుర్తొచ్చాడు. "సర్, ఆ డేవిడ్ సన్ ఏమయినా, చెప్పాడా!"

మిస్టర్ ఈస్ట్ వుడ్ నిట్టూర్చాడు. "లేదు మిస్టర్ రావ్! వాడు చావడానికైనా సిద్ధపడుతున్నాడుగాని చెప్పడం లేదు. ఒక్క-మాటకూడా-లేదు!"

"మరి మీ కొత్త పద్ధతి....

"మిస్టర్ ఈస్ట్ వుడ్" ఈ ప్రపంచంలో ఏ పద్ధతీ వాడ్ని నిజం కక్కించ లేనట్లుంది అన్నాడు కొంచెం నిరాశగా.

క్లోజ్డ్ టి.వి సర్క్యూట్‌లో ప్లేన్ ప్రయాణీకుల్ని అర్థిస్తూ అనౌన్సర్ ఏదో చెబుతోంది.... యధాలాపంగా ఏవిరావ్‌గారు అటు చూసేరు. ఆయన మనస్సులో ఏదో కొట్టు మిట్టాట -ఆయన ఆ అనౌన్స్‌మెంటును పట్టించుకోవడం లేదు. ఏదో ఆలోచన.... ఆలోచన...

చప్పున ఆయన మిస్టర్ ఈస్ట్‌వుడ్ చేయి పట్టుకుని "సర్, అడుగుతున్నందుకు మరోలా భావించకండి. మీరు నాకొక్క అవకాశం ఇవ్వగలరా?" అన్నాడు.

మిస్టర్ ఈస్ట్ వుడ్‌నే పక్కనున్న ఇద్దరికీ అతనే మంటున్నాడో అర్థం కాలేదు. మిస్టర్ ఈస్ట్‌వుడ్ అన్నాడు- "ఏమిటి మీరు అనేది? నాకు అర్థం కాలేదు. క్షమించండి"

"అదే- ఆ డేవిడ్ సన్‌ని మాట్లాడించడం.... మిస్టర్ ఈస్ట్ వుడ్ భృకుటి ముడి పడింది.

ప్లీజ్! నన్ను ట్రై చెయ్యనివ్వండి."

"ఎలా?"

"మీ ప్రెసిడెంట్‌తో మాట్లాడి ఎలాగయినా మీరా ఏర్పాటు చేయించండి."

మిస్టర్ ఈస్ట్ వుడ్ నమ్మలేనట్లు చూశాడు. ప్లేన్ టేకాఫ్‌కి సిద్ధంగా వుంది. కాని వాళ్ళది పట్టించుకోవడం లేదు. ఏవి రావుగారు తన అద్భుతమైన వాక్చాతుర్యంతో డేవిడ్ సన్‌ని మాట్లాడించడం గురించి గొప్పి వొప్పించటానికి శతధా చెబుతున్నాడు. కొద్ది నిముషాల తర్వాత- మిస్టర్ ఈస్ట్‌వుడ్, టికెట్స్ కాన్సిల్ కోసం ఏరోడ్రోం అధికారులతో మాట్లాడ సాగేడు.

డేవిడ్ సన్‌ని ఇండియా తీసుకుపోవడానికి ముందు అంగీకరించక పోయినా -ఏవిరావు గారు తన వాక్పటిమతో వాళ్ళని వొప్పించాడు. అదిగాక తమలాంటి ఆధునిక దేశంలో సాధ్యం కానిది, ఇండియా లాంటి పాములున్న, సాములున్న దేశంలో ఎలా సాధ్యమో నన్న కుతూహలంతో డేవిడ్ సన్‌ని ఇండియాకి తీసుకపోయేందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

నిముషాల మీద ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. స్పృహతప్పడానికి డేవిడ్ సన్‌కి ఇంజక్షనిచ్చారు. మెరికల్లాంటి కమాండోలు

మామూలు దుస్తుల్లో సిద్ధమయ్యారు. భారత ప్రభుత్వానికీ, ప్రధానికి కోడ్ లైన్లో పరిస్థితి క్లుప్తంగా కోడ్ మెసేజ్‌గా వార్త పంపబడింది.

హైదరాబాద్—

సాయంత్రం వేళ—

దేవిడ్ సన్‌కి ఇప్పుడే స్పృహ వస్తోంది. మిస్టర్ ఈస్ట్‌వుడ్ ఏవిరావ్, కమాండోలు ఇంకా ఇతర సిబ్బంది అక్కడే వున్నారు.

అతని వొంటి మీద చిన్న చెడ్డీ తప్ప ఏమీలేదు. అతను ఆత్మహత్య చేసుకోకుండా ఆ ఏర్పాటు. దేవిడ్ సన్ నెమ్మదిగా కూర్చో ప్రయత్నించాడు కొన్నాళ్ళుగా మామూలు కదలికలు అలవాటు లేకపోవడం వల్ల, వొళ్ళంతా పచ్చి పుండులా వుండటం వల్లా భరించలేని బాధ అందరూ సాయం పట్టి కూర్చుండబెట్టారు.

ఈ దయకు దేవిడ్ సన్ ఆశ్చర్యపోయేడు.

పెద్దగది రెండువైపులా తలుపులు మూసివున్నాయి. తను పారిపోకుండా లోపలా బయట సాయుధకాపలా వుందని చూపుతో గ్రహించాడు దేవిడ్ సన్.

మీస్టర్ ఈస్ట్ వుడ్ అన్నాడు "దేవిడ్! నడవగలనా?" అని.

దేవిడ్‌కి అంతా అయోమయింగా వుంది ఏవిరావు గారు అన్నాడు- "దయచేసి ఆ గదిలోకి వెళ్ళు" దేవిడ్ సన్ స్ట్రెచర్ దిగాడు. పక్కనే ఉన్న గది తలుపులు తెరుచుకున్నాయి, స్ట్రెచర్ పట్టుకు నిల్చున్నాడు. ఒక కమాండో దగ్గరికి వచ్చి భుజం పట్టుకుని-గదిలోకి విసురుగా ఒక నెట్టు నెట్టాడు.

తలుపులు మూసుకున్నాయి. ఆ గదికి ఉన్న తలుపులు అవే! గోడలు తప్ప మరోవేపు కిటికీగానీ, మరో చిన్న రంధ్రం కూడా లేదు. ఈ ఏర్పాట్లన్నీ మిస్టర్ ఈస్ట్ వుడ్ స్వయంగా పర్యవేక్షించాడు.

"తలుపుకు తాళం గడియా వెయ్యొద్దు. మనందరం ఇక్కడే వుందాం దయచేసి మన టేప్‌రికార్డర్స్‌తో, వీడియో కెమెరాతో సిద్ధంగా వుండండి" అన్నారు ఏవిరావుగారు. ఆయనలో ఆత్మ విశ్వాసం వెల్లు విరుస్తోంది.

అంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు

పావుగంట తర్వాత- పెద్దకేక! నడపటం చేతగాని దేవిడ్ సన్ "హెల్ప్‌మి! ప్లీజ్....అంటూ ధామ్మని తలుపు తెరుచుకుని- బయటకొచ్చి బొక్క బోర్లా పడ్డాడు.

మిస్టర్ ఈస్ట్ వుడ్ నోట్లో పైపు జారిపోయింది. నెల్లాళ్ళుగా ఏ డి నోట చిన్న శబ్దం కూడా బయటికి రాలేదు. అటువంటిది—

"బాస్టర్డ్!- వీడ్ని మళ్ళీ లోపలికి నెట్టండి" ఏవిరావు గారు అరిచారు.

మళ్ళీ లోపలికి నెట్టి తలుపులు దగ్గర వేసారు.

ఇంకో పది నిముషాలయినా గాక ముందే- అంతకన్నా గొప్ప ఆర్తనాదం చేస్తూ బయట పడ్డాడు. "దయచేసి నన్ను నరకం నుండి బయట పడయేండి. ప్లీజ్....

"చెప్పు, నీ కెవర్తో ఏయే సంబంధాలు ఉన్నాయో, ఎవరు నిన్ను ఈ పనులకు ప్రోత్సహిస్తున్నారో....

డేవిడ్ సన్ మాట్లాడలేదు.

మళ్ళీ లోపలికి నెట్టాడు. రెండు నిముషాలకే రొప్పుతూ బయటపడి చెపుతాను ప్లీజ్ నాకీ నరకం వద్దు...

"చెప్పు"—మళ్ళీ నెట్ట బోయేరు.

డేవిడ్ సన్—ఏడుస్తూ అసిడిటి రోగికన్నా, కలరా సోకిన వాడికన్నా భయంకరంగా నిజాల్ని వాంతిచేసుకోసాగాడు. టేపులూ, వీడియో—కెమేరాలూ పని ప్రారంభించాయి.

మిస్టర్ ఈస్ట్ వుడ్‌కి అమెరికా ప్రెసిడెంట్ అయినందుకు ఆనందంగా వుంది. ఏవిరావు ఈ అద్భుతం ఎలా సాధించాడో అతనికి అర్థంగాకుండా వుంది. ఆ గదిలో- ఏమీలేదు పడడుగుల ఎత్తున- డేవిడ్ సన్ ఎగిరినా అందకుండా. ఒక చెక్క తాపడం చేసి దాని మీద ఏదో ఉంచారు. దాని మీద ఒక సిల్కు గుడ్డ కప్పివుంది.

అదేమిటి అని ఏవిరావును ఎంత అడిగినా చెప్పలేదు. "తరువాత చెప్తాను. డేవిడ్‌సన్ లోపలికి వెళ్ళగానే ఆ తెర జారి పోయి అది పనిచేసే స్విచ్ కంట్రోలు ఏర్పాటు చేశాను" అన్నాడు.

"ఇప్పుడయినా చెప్పండి మిస్టర్‌రావ్!" అన్నాడు మిస్టర్ ఈస్ట్‌వుడ్.

"అవును మిస్టర్ రావ్ చెప్పాల్సిందే" అందరూ అడిగేరు.

"చెప్పడం కన్నా చూడటం గొప్ప అనుభవం."

"వో ష్యూర్."

"ఎవరు ముందు?"

"నేనంటేనే నని అందరూ! చివరకు మిస్టర్ ఈస్ట్‌వుడ్‌కి మొదటి ఛాన్సిచ్చారు.

తలుపు తీసుకుని లోపలికెళ్ళాడతను.

అందరూ ఊపిరి బిగబట్టేరు మళ్ళీ. అయిదే నిముషాల తర్వాత "ఓ మైగాడ్! యిటీజ్ మోర్‌దేన్ హెల్," అన్న కేకతో బయటపడ్డాడు.

"ఏ. విరావుగారు అంటున్నారు "చూశారా ఫ్రెండ్స్! భాష తెలియని మీ చేత గూడా "మోర్‌దేన్ హెల్" అన్పించుకుని....

ఆ మాట పూర్తవకుండానే మిస్టర్ ఈస్ట్‌వుడ్ రొప్పుతూ "రావ్! ఇటీజ్ నతింగ్ బట్ ఎ టి. వి.... టి. వి...." అన్నాడు.

ఎ. వి. రావ్ సగర్వంగా అంటున్నారు. "యస్! ఇటీజ్ అవర్ టి. వి. వుయ్ కాల్ ఇట్ ఏజ్ హైద్రాబాద్ దూరదర్శన్" ఆఫ్‌కోర్స్ ఇటీజ్ ఏ ఘోరదర్శన్ ఆఫ్ హైద్రాబాద్....

